KOKILA VOCALS

"సంగీత జ్ఞానము, భక్తి వినా
సన్మార్గము కలదే మనసా"

మంచిపాట ఆనందాన్నిస్తుంది.

మధురగానం మనసుని, శరీరాన్ని మమేకం చేస్తుంది. ఈ లోకం అందించే సర్వసౌఖ్యాల కన్నా సంగీత స్వరలోకం అందించే హాయి, సౌఖ్యం ఎన్నో రెట్లు ఆరోగ్యకరం.

అశ్లీల సాహిత్యపు తీరు, హడావుడి సంగీతపు జోరు వివిధ వాయిద్యాల విన్యాసపు హోరు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని, ప్రభంజనంలా పెను తుఫానులా ఊపివేసి, ఆ పసి హృదయాలలో ఏదో తెలియని వింత అలజడులు సృష్టిస్తున్నాయి. వారిని మన సంస్కృతి మూర్తీభవించిన సంప్రదాయ బద్ధమైన సంగీత అమృతవాహినిలో ఓలలాడించి ఆరోగ్యవంతులైన పౌరులుగా తీర్చిదిద్దాలి. ఆ అమృతకలశం పట్టుకుని అపర ధన్వంతరిలా వెలసింది **'కోకిలా ఓకల్స్'.**

పారిశ్రామిక ప్రగతి పథంలో ప్రపంచమంతా ప్రచండవేగంతో పరుగులు తీస్తున్నప్పుడు, భారతదేశం కూడా తన వంతు కర్తవ్య నిర్వహణ కొరకు ఎంతో తాపత్రయపడుతున్న తరుణం ఇది. వ్యాపారవేత్తలందరూ మానసిక ఒత్తిడులతో తలమునకలై పోయి అశాంతితో, ఆరాటంతో అలసట చెంది ఆరోగ్యం కోల్పోతున్న సమయంలో ఆవిర్భవించింది **'కోకిలా ఓకల్స్'.**

ఈ అవసరం మనకన్నా మన పిల్లలకు మరింత ఎక్కువగా ఉంది. పసితనం నుంచీ వారికి సుస్వరం రుచి తెలియాలి. చిన్నతనం నుంచీ వారికి సుసంగీతపు హాయి అలవాటు కావాలి.

వారి శారీరక, మానసిక ఆరోగ్యానికి గానప్రవేశం చక్కటి ప్రయోగం. పిల్లల భావిజీవితం ఆరోగ్యంగా తీర్చిదిద్దటానికి సంగీత శిక్షణను మించిన మంచి సాంస్కృతిక బాటలేదు.

పిల్లలకూ, పెద్దలకూ నేర్చుకునేవారికీ, వినేవారికీ అందరికీ ఆరోగ్యపు హాయిని అందించే ప్రయత్నంగా **'కోకిలా ఓకల్స్'** ఉద్భవించింది.

అలసటగా ఉన్నప్పుడు మంచిగానం వినండి. ఎలాంటి ప్రశాంతత అందుతుందో మీకే తెలుస్తుంది. సంగీతానికి, మన శరీర ఆరోగ్యానికి అవినాభావ సంబంధం ఉంది. ఈ ఆరోగ్య సంగీత సముద్రయానంలో ఈ సంస్థ తనవంతు కృషిగా ఇప్పటికే ఎందరినో సంగీతకారులుగా, సంగీతాభిమానులుగా తీర్చిదిద్దింది.

ఈసంస్థలో సంగీతశిక్షణ ఆరంభించిన పిల్లలు చదువులోనే కాక తదితర కార్యకలాపాల్లో కూడా చురుగ్గా ఉండటమూ, అనేక ఒత్తిడులకు గురయ్యే పారిశ్రామికవేత్తలు **'కోకిలా ఓకల్స్'** లో చేరి ఎంతో శాంతిని, ఉపశమనాన్ని పొంది జీవితంలో మరింత హాయిగా, చురుగ్గా ఉండడం ప్రత్యక్ష సత్యం.

సంగీతాభిమానులకు కల్పవృక్షంలాంటి ఈ సంస్థ శాఖోపశాఖలుగా విస్తరించడానికి, సర్వాంగ సుందరంగా పుష్పించడానికి మీ వంతు సహకారాన్ని అందించమని కోరుతున్నాం. ఈ భగీరథ ప్రయత్నంలో మీరు కూడా భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాం.

ఈ అవసరం మనకన్నా మన పిల్లలకు మరింత ఎక్కువగా ఉంది. పసితనం నుంచీ వారికి సుస్వరం రుచి తెలియాలి. చిన్నతనం నుంచీ వారికి సుసంగీతపు హాయి అలవాటు కావాలి.



చిన్న వయసులోనే గొంతు విప్పిన **శ్రీ డి. సుబ్బారాయుడు** తన శైలిలో గాత్ర సంగీత లహరిలో తనదంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. ప్రముఖ సంగీత గురువు **శ్రీమతి సుందరీ జానకిరామన్** దగ్గర శిక్షణ పొందిన అనంతరం ఆయన ఆకాశవాణి, దూరదర్శన్‌లలో లలిత సంగీతం ఆర్టిస్టుగా శ్రోతలకు సుపరిచితులే. వివిధ ఆడియో కంపెనీల తరపున దాదాపు 35 క్యాసెట్లకు స్వరకల్పన చేశారు. ముద్దాయి - ముద్దుగుమ్మ, నర్తకి చలనచిత్రాలలో పాటలు పాడారు. కర్ణాటక గాత్ర సంగీతం, లలిత సంగీతంలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. శారీరక మానసిక ఆరోగ్యానికి గాత్ర సంగీతం పరమౌషధం అనే లక్ష్యంతో **'కోకిలా ఓకల్స్'** నెలకొల్పారు.

'కోకిలా ఓకల్స్'

ఇంటి నెం. 9-81/65, పాండురంగనగర్

హైదరాబాద్ - 18.

KOKILA VOCALS



Ragas

The melodious Indian Ragas
Beautifully inter woven in the Golden Fabric of Kala (Time).
Unfurling like buds; each Note blooms in its own colour and mood;
Seeped with its over-whelming feelings.
The Seven petaled golden lotus
Dedicated to the Goddess of music,
Blossoms in its harmony.

SOUVENIR 1996-97

ముందుమాట

మన పూర్వీకులు కొందరు సంగీతం పుట్టుక గురించి ఇలా చెబుతారు. ఇంద్రుడు బ్రహ్మకు ఒక కళను సృష్టించమని అడుగగా, బ్రహ్మ సామవేదము నుండి సంగీతాన్ని సృష్టించి, తాను సృష్టించిన సంగీతాన్ని భరతునికి నేర్పగా, ఆ భరతుడు భూమి మీద ఆ సంగీతాన్ని ప్రచారం చేసాడని చెబుతారు.

వేదాలు నాలుగని అవి - ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం అని అందరికీ తెలుసు. పూర్వం వేదాల్ని ఒకే స్వరంతో పాడేవారు. ఇలా ఒక్క స్వరంతో పాడటాన్ని 'ఆర్చిక' గానం అంటారు. తర్వాత ఇంకో స్వరాన్ని కనుగొన్నారు. అప్పుడు వేదాల్ని రెండు స్వరాలతో పాడేవారు. ఇలా రెండు స్వరాలతో 'గాథిక' గానమని అంటారు. అలాగే మూడు స్వరాలతో 'సామిక' గానం అంటారు. ఈ మూడు స్వరాలని ఉదాత్తం, అనుదాత్తం, స్వరితం అని పిలుస్తారు. ఈనాటికి కూడా వేదాల్ని మూడు స్వరాలతోనే గానం చేస్తున్నారు.

పూర్వ కాలంలో సంగీతం నృత్యంతో కలిపి ఉండేది. అందుకే పూర్వం "గీతం, వాద్యం, తథా నృత్యం సంగీతముచ్యతే" అని చెప్పారు. అంటే పాట, నృత్యం, వాయిద్యాలు కలిస్తే సంగీతం అవుతుందన్నమాట. మరో గ్రంథంలో సంగీతాన్ని "రాగ స్వరశ్చ, తాళశ్చ త్రిభిస్సంగీతముచ్చతే" అని చెప్పారు. అంటే రాగం, స్వరం, తాళం కలిస్తే సంగీతం అవుతుందని అర్థం.

సంగీతం మనుషుల్ని ఎంతో ప్రభావితం చేస్తుంది. మనుషులలో అంతర్గతంగా ఉన్న మృదు స్వభావాన్ని తట్టి లేపి సౌమ్యతను అలవరింపచేయగల శక్తి సంగీతానికి ఉంది. సంగీతం పిల్లల మానసిక వికాసానికి దోహదపడుతుంది. సంగీతం నేర్చుకోవటంవల్ల మెదడు పనితీరు వేగవంతమవుతుంది. సంగీతం ద్వారా ఎన్నో రోగాలని నయం చేయవచ్చని పరిశోధనలలో కనుగొన్నారు. మనకు దైనందిన జీవితంలో ఎదురయ్యే మానసిక ఒత్తిడి నుంచి, ఆ ఒత్తిడుల ద్వారా సంభవించే మానసిక వ్యాధులనుంచి కోలుకోవడానికి సంగీతం చాలా ఉపకరిస్తుంది. సంగీతం వినటంవల్ల అనిర్వచనీయమైన ఆనందం కలుగుతుంది. పిల్లలకి సంగీతం [illegible]టం ద్వారా చక్కటి క్రమశిక్షణ, సాధన గుణం అలవడుతుంది.

ఈ ఆరోగ్య సంగీత సముద్రయానంలో కోకిలా ఓకల్స్ ఇప్పటికే ఎందరినో సంగీతకారులుగా, సంగీతాభిమానులుగా తీర్చిదిద్దింది. ఇక్కడితో ఆగకుండా ఇంకా ఈ సంస్థ శాఖోపశాఖలుగా విస్తరించి అందరికీ సంగీతపు హాయిని అందించాలని, భవిష్యత్తులో మాత్రలు, సూది మందులకి బదులు సంగీతమే అన్ని రోగాలకి మందు అవ్వాలని ఆశిస్తూ . . .

- మహీధర సీతారామశర్మ

సృష్టి

సృష్టి ఆదిలో జగమంతా శూన్యం !
    అంధకారంలో దాగిన సత్య చైతన్యం
నిశ్శబ్దపు అలల నుంచి మెరిసింది ఒక మెఱుపు
    ప్రేమ సంద్రం నుంచి నింగి కెగసింది ఒక తరగ !
శివ ధనుష్టంకారంలో నుంచి ఉద్భవించెను ఓంకారం
    పరమాత్మని సకల సృష్టికిదియే శ్రీకారం !

పరమశివుని ఉచ్ఛ్వాస నిశ్వాసాలే ఊపిరిగా
    సర్వమేళనం చేసుకుని రూపుదిద్దుకుంది
ఈ అనంత సృష్టి విలాసం !
    నిరాకారంలో నుండి సాకారంలోనికి
అణువులోంచి అజాండం వైపు
    అతి సూక్ష్మంలో నుండి అనంత విశ్వం వైపు
తనకు తానే మేటిగా, సాటిగా, ధాటిగా
    సాగాపోతుంది ఈ సృష్టి చక్రం !

పదునాలుగు లోకాలు, భువన భాండాలు
    గ్రహరాసులు, తారలు, నక్షత్రమండలాలు
అన్నీ సృష్టి, స్థితి లయకారుడే పరమేశుని
    అద్భుత విశ్వరూపానికి దర్శనం !

వాన చినుకుల చిటపటలు ! వీచేగాలుల రవళులు !
    ప్రచండ మలయ మారుత విన్యాసాలు
నాట్యం చేసే ప్రకృతి
    అంతా నటరాజు తాండవ కేళీకలాపం
సమంచిత సుందర సృష్టి విలాసం !

K.S. RAJU
M.D., Nagarjuna Group of Companies

సా . . . పా . . . సా . . .

- వారణాసి నాగలక్ష్మి

ఎన్నేళ్ళయినా ఆ ఉగాదిని మర్చిపోలేను. నాలుగేళ్ళ క్రితం ఆ ఉగాది రోజు . . .

ఉగాది రోజు . . . సంధ్యా సమయం . . . చిన్న టీపాయ్ మీద కావలసిన వస్తువులన్నీ అమర్చుకుని తీరిగ్గా సాయంకాలాన్ని ఆస్వాదించాలని బాల్కనీలో కూర్చున్నా. నాదినచర్య ప్రతిరోజూ దాదాపు ఒకేలాగ వుంటుంది. పిల్లలిద్దరూ పెద్దవాళ్ళయిపోయి ఎవరిగూళ్ళు వాళ్ళు ఏర్పరచుకున్నారు. ఏమిటో వివరించలేని స్తబ్దత, ఒంటరితనం ఆవరించుకున్నాయి. ఇంతపెద్ద అపార్ట్‌మెంట్‌లో ఒకగదిలోంచి, మరోగదిలోకి వెళుతుంటే నువ్వు ఒంటరిదానివి, నువ్వు ఏకాకివి అని గది గోడలు అరుస్తున్నట్టనిపిస్తోంది. ఇదివరకు ఎపుడూరాని ఆలోచనలు మనసుని మెలిపెడుతున్నాయి. రాత్రి పదింటికిగాని ఇల్లు చేరని మనిషి, తెల్లవారకుండానే పనులన్నీ ముగించుకుని ఎనిమిది గంటలకల్లా ఇల్లువిడిచి వెళ్ళిపోతుంటే ఏవిధంగానూ ఆయనలో మార్పుతేలేని నా నిస్సహాయత మొదట్లో కన్నీళ్ళు తెప్పించేది. అదంతా కొత్తలోనే లెండి. తర్వాత్తర్వాత 'మారేజ్ ఈజె మ్యూచువల్ ఎడ్జస్ట్‌మెంట్' అనే ఊహకలవాటు పడిపోయాను.

ఇన్నేళ్ళూ హనీమూన్‌కీ, సైట్‌సీయింగ్‌కీ తేడా తెలీని వ్యక్తితో ఏ ఒడుదుకులూ లేకుండా 'సరళ అదృష్టవంతురాలు' అని నలుగురూ అనుకునేలా, 'రొటీన్'గా గడిచిపోయాయి. పిల్లల హోంవర్కులూ, పరీక్షలూ, సెలవులూ, చిన్నచిన్న అనారోగ్యాలూ వగైరాలతో సంవత్సరాలు గడిచిపోయాయి. పిల్లలు పెద్దవాళ్ళై ఒకడు స్టేట్స్‌లోనూ, రెండోవాడు బెంగుళూరులోనూ స్థిరపడ్డారు. అపుడపుడు కుటుంబాలతో వాళ్ళు రావడం, కొద్దిరోజులు సరదాగా గడవడం, వాళ్ళు వెళ్ళాక అంతా మామూలు !

చిన్నపుడు ఎక్కువ చదువుకోలేదు. ఏ చేతిపనిలోనూ ప్రవేశమూ లేదు. . . శ్రద్ధాలేదు. పాతికేళ్ళ వయసులో చదవాలన్పించిన నవలలు ఇపుడు మరీ చప్పగా అనిపించి చదవలేకపోతున్నాను. పక్క అపార్ట్‌మెంట్‌లో 'మామి'లాగా పూర్తిగా భగవధ్యానంలో గడపనూ లేను !

చిన్నబ్బాయి వచ్చినపుడల్లా "ఏదేనా చెయ్యాలమ్మా నువ్వు . . . ఈ అనాసక్తత మంచిది కాదు " అంటాడు. పనిలేక పోవడం వల్లే నాకీ డిప్రెషన్ అని వాడి భావం !

ఆలోచనలకంతరాయం కలిగిస్తూ బెల్ మోగింది. తలుపు తెరిచాను. ముద్దబంతి పూవులా పసుపు పచ్చని చీరలో కళకళలాడుతూ ముప్ఫయ్యేళ్ళ స్త్రీ, ఆమె చెయ్యి పట్టుకుని నాలుగు, అయిదేళ్ళ పాప . . . !

"నమస్కారమండి !" అందావిడ మొహమాటంగా చూస్తూ.

"రండి లోపలికి." అన్నాను ప్రశ్నార్థకంగా.

ఆవిడ లోపలికి వచ్చి, "కూర్చోండి" అని సోఫా చూపించగానే కూర్చుంది. ప్రక్కనే పాప కూర్చుంది.

"నాపేరు జానకి అండి. . . ప్రమీలగారు మీకు బాగా తెలుసుకదా. . ." అంది ఆర్థోక్తిలో.

"ఆఁ . . . అవునూ . . " అన్నాను.

"ఆవిడా, మేమూ ఒకే కాంప్లెక్సులో ఉంటామండి. మా పాప ఇక్కడ మీ పక్క బిల్డింగ్‌లో స్వీట్ ఏంజల్స్ స్కూల్‌లో యుకెజి చదువుతోంది. మీ పై అపార్ట్‌మెంట్‌లో జ్యోతిగారి దగ్గర సంగీతం నేర్పించాలని. . . "

"ఆహాఁ . . . ఆవిడ చాలా బాగా చెప్తారు " అన్నాను. ఇదంతా దేనికో అర్థంగాక.

"మిమ్మల్నొక సహాయం అడగాలని వచ్చానండి. పాప స్కూల్ అయ్యాక మళ్ళీ ఇంటికి అంతదూరం తీసుకెళ్ళి, మళ్ళీ సంగీతానికి తీసుకురావాలి. . . పోనీ తిన్నగా సంగీతానికి వెళ్ళిపోవచ్చంటే జ్యోతిగారు మ్యూజిక్ కాలేజి నుంచి ఇంటికొచ్చేసరికి నాలుగుదాటుతుంది. పాప స్కూల్ మూడున్నరకి అయిపోతుంది. . . నాకేమో ఆఫీసు అయిదుగంటలదాకా వుంటుంది. . . వారానికి అయిదురోజులు మాఆఫీసు. సంగీతం క్లాసులేమో వారానికి మూడు. . సోమ, బుధ, శుక్రవారాలు. మిగిలిన రెండురోజులూ మావారు వచ్చి తీసుకువెళ్ళారు కాని, ఈ మూడు రోజుల్లోనూ, జ్యోతిగారు వచ్చి సంగీతం మొదలు పెట్టేవరకు. . మీ ఇంట్లో కొద్దిసేపు. . " అంటూ మొహమాటంగా ఆగిందావిడ.

నాకు చాలా ఇబ్బందిగా అనిపించింది. ఒకరోజా. . రెండు రోజులా ? . . . వారానికి మూడురోజుల పాటు ఎన్నాళ్ళో ఇలా ?. పాప వైపు చూశాను. బూరె బుగ్గలతో అమాయకంగా చూస్తూ ముద్దుగా కన్పించింది. "ఇంత చిన్న పాపకి అపుడే సంగీతమా ?" అన్నాను.

"దానికి చాలా ఇష్టం వుందండి పాటలంటే. టాలెంట్ కూడా వుంది. ఇపుడు అశ్రద్ధ చేస్తే, మరుగున పడిపోతుంది. . . ఏదీ ? . . శ్రావ్యా ! పల్లకీ పాట పాడమ్మా . . మామ్మగారు వింటారు" అంది.

"శ్రావ్య!.. మంచి పేరు.. మంచి గాయని అవుతుందని ముందే ఆ పేరు పెట్టారా?" అంటూఊ నేను కడా పాడమని అడిగాను. కొంచెం సేపు గారాలు పోయి చివరికి పాడింది. గొంతులో శ్రావ్యత వుంది. గమకాలు పట్టుకునే నేర్పూ కన్పించింది.

చాలా బావుందని మెచ్చుకున్నాను. పాట వింటున్నంత సేపూ ఆలోచిస్తూ ఉన్నాను.. ఇదొక ఆబ్లిగేషన్ అవుతుందా ఏమిటా అని చివరికి 'ఎపుడు కష్టమన్పిస్తే అపుడే చెపుదాంలే అనిపించింది. "బాగా పాడింది మీ పాప. స్కూలు నుంచి మా యింటికి వచ్చేయమని చెప్పండి. క్లాసు అయేసరికి మీ ఆఫీసు అయిపోతుంది. ఇద్దరికీ వీలుగా వుంటే కంటిన్యూ చెయ్యచ్చు." అన్నాను.

కొద్దిసేపు కూర్చుని వాళ్ళు వెళ్ళిపోయారు. తర్వాత మంచిరోజు చూసుకుని సంగీతం ప్రారంభించారు. వారంలో ప్రతి సోమవారం, బుధవారం, శుక్రవారం శ్రావ్య మాయింటికి వచ్చేది. సాయంత్రం మూడూ ముప్పైఅయిదుకల్లా బెల్ మోగేది. మూడు నాలుగు సార్లు. మొదట్లో విసుక్కున్నాను మనసులో... నిశ్శబ్ధం అలవాటైపోయి అలా విసుగు అన్పించింది కాబోలు... 'వాళ్ళమ్మ చెప్పి వుండదు అలా పదే పదే కొట్టకూడదని... నేనయినా చెప్పాలి' అనుకుంటూ తలుపు తెరిచేసరికి తళుక్కుమనే కళ్ళు, మెరిసే నవ్వుతో.. "మామ్మగారూ! మామ్మగారూ! మరేం అంటూ ఆగలేనట్టు స్కూల్లో ఏమయిందో దారిలో ఏం కన్పించిందో హడావుడిగా చెప్పడం మొదలు పెట్టేది.

కొద్ది రోజుల తర్వాత ముందురోజు చెప్పినవి ప్రాక్టీసు చెయ్యటం కూడా మొదలుపెట్టింది. కంఠం శ్రావ్యంగా ఉండడంతో వినడానికి ఇంపుగా ఉండేది. "మామ్మగారూ ! ఇలాగేనా ? " అని అడుగుతూ ఉండడంతో నాకు తెలియకుండానే నేనూ శ్రద్ధగా వినడం మొదలు పెట్టాను.

నెలరోజులు దాటేసరికి శ్రావ్యరాక నాదినచర్యలో అత్యంత ప్రధానాంశంగా అయిపోయింది. ఆ మాటలకోసం, ఆ తళుకు కళ్ళ కోసం ఎంతగా ఎదురు చూడడం మొదలుపెట్టానంటే మంగళవారం, గురువారం ఏమీ తోచేదికాదు.

రాను రాను శ్రావ్యతో పాటు నేనూ శ్రావ్య సంగీతం క్లాసు అయేవరకు జ్యోతి ఇంటికి కూడా వెళ్ళడం మొదలెట్టాను. కర్ణాటక సంగీతంలో జ్యోతికి మంచి ప్రవేశం వుంది. కానీ ఎపుడూ ఇంతగా సంగీతం వినడం, దాని గురించి ఆలోచించడం అలవాటు లేక దానిలోని అందచందాలు తెలియకుండా వుండిపోయాను. ఇపుడు శ్రావ్యతో పాటుగా కూర్చోవడంతో మిగిలిన పెద్దపిల్లలు పాడే కీర్తనలూ, వర్ణాలూ, మధ్యమధ్యలో లలితగీతాలూ, జానపదగీతాలూ విని విని ఇంటికి వచ్చాక కూడా ఆసంగతులు నోట్లో నానేవి. ఎంత రసహీనమైన వాక్యమైనా రాగం కూర్చి పాడేసరికి ఎంతగా రసాలూరుతుందో అని ఆశ్చర్యపోయేదాన్ని! అందులోనూ నేటి మోడర్న్ మ్యూజిక్‌తో పోల్చి, భావానికి తగిన రాగం కూర్చి ఒకో గీతాన్ని ఒకో కావ్యంతో సమానంగా తయారుచేసిన సంగీతకారుల ప్రతిభని, సాంప్రదాయ సంగీతాన్ని తలుచుకుని సంభ్రమానికి లోనయ్యేదాన్ని. ఇంట్లో పనులు చేసుకుంటూ నాకు నచ్చిన కృతులు టేప్‌రికార్డర్‌లో వింటుంటే ఒంటరితనం తెలిసేది కాదు. శృంగార భక్తిరసాలు నిండిన కీర్తనలు సముద్రతరంగాల్లా ఎగసెగసి పడడం, తాత్త్విక కీర్తనలు సమతలం మీది నదుల్లా శాంతంగా సాగడం నాకు చాలా నచ్చేది. 'ఎంత మాధుర్యాన్ని కోల్పోయాను ఇన్నాళ్ళూ! పోన్లే ఇప్పటికయినా మేలుకున్నాను' అనుకునేదాన్ని.

మళ్ళీ ఉగాది వచ్చింది... శ్రావ్య వచ్చింది ... వస్తూనే కొత్త బట్టలతో నాకు నమస్కారం పెట్టింది. వాళ్ళమ్మ, జ్యోతికీ, నాకూ ఉగాది శుభాకాంక్షలు చెప్పి, స్వీట్స్ ఇచ్చిపోవడానికి వచ్చింది. [illegible] కూర్చున్నారు.

"మామ్మగారూ ... ఇవాళ్టి నుంచి నేను సంగీతం టీచర్ ... మీరేమో స్టూడెంట్... నాకొచ్చినవన్నీ మీకు ఊరికే నేర్పిస్తా... డబ్బులివ్వక్కర్లేదు .. " అంది. నాకు చాలా ముద్దొచ్చింది. ఈ మధ్య శ్రావ్య కోసం ఏవేనా చిన్న చిన్న టిఫిన్లు చేయడం, ఇద్దరం కలిసి తినడం అలవాటైంది. పండగ కోసం చేసిన తీపి పూరీలు రెండు ప్లేట్లలో తెచ్చి, ఇద్దరికీ ఇచ్చాను. చాలా ఇష్టం కాబోలు .. తళతళలాడే కళ్ళతో నావైపు చూసి "ఇలా ఏవైనా పెడుతుంటారు కదా... అదే ఫీజన్నమాట!" అంది. మళ్ళీ నవ్వొచ్చింది. శ్రావ్య ఏం మాట్లాడినా ఆవయసు తాలూకు అమాయకత్వం కన్పించి నవ్వొస్తోంది, ముద్దుగా అనిపిస్తోంది.

"సరే " అన్నాను.

తినేసి, సీరియస్‌గా వాళ్ళ టీచర్‌లా కూర్చుని, "సా... పా ... సా... శృతి పట్టండి మామ్మగారూ" అంది.

"సా... పా ... సా..." అన్నాను అప్రయత్నంగా,

"కరెక్ట్ ... అలాగే అనాలి" ... "చాలా స్వీట్‌గా అన్నారే మీరూ ..." అంది.

వాళ్ళమ్మ "నిజంగానే మీగొంతు చాలా బావుందండీ" అంది.

అదే మొదలు ...! తర్వాత జ్యోతి దగ్గర సంగీత పాఠాలకి వెళ్ళడం, శ్రావ్యతో పాటుగా ... ఇద్దరం కలిసి పాడుకోవడం. మొదలైంది. ఇన్నేళ్ళకి ఓ కొత్త ద్వారం తెరుచుకుని కొత్తలోకాన్ని చూస్తున్న అనుభూతి కలిగింది. అంతే ... జీవితంలో ఎంతమార్పు ! ఎన్నేళ్ళయినా ఆ ఉగాదిని మర్చిపోలేను !

NATURE SYMBOLIC WITH THE SWARAS

The sound produced by the Peacock at moments of rapture (as for instance when the clouds gather in the sky as a prelude to the rainy showers) is compared to **"Sa"** - The first note of the scale.

The lowing of the cow, when calling for her calf dragged away from her is likened to **"Ri"** - the second note of the scale.

The bleat of the goat in the midst of the flock is compared to **"Ga".**

The cry uttered by the Heron is compared to **"Ma".**

The note sounded by the Kokila, the Indian Nightingale at spring is compared to **"Pa"**

The neigh of the Horse is likened to **"Dha".**

The yelling of the Elephant is compared to **"Ni".**

It is of interest to note that the key note **(Sa),** the fifth above **(Pa)** and the under fifth below, **(Ma)** are compared to the sounds produced by the birds peacock, Heron and the Cuckoo; and the remaining notes to the cries of animals.

SANGEETA

MUSIC

It is one of the most wonderful thing,
Present in this world,
To a bird its like a wing,
And the person would love it,
who likes to sing.

No, it is'nt noise,
In our ears which rings,
but it is the real music,
which everyone sings.

It runs with the song
like the stream and the water
Creating the dreams
Never to shatter.

If you want to give a gift,
Music is the best
So give it as a gift,
don't thing of the rest.

RAMACHANDRA VII
P. Obul Reddy Public School

Music is the best part
It is life's finest part
Music is the soul of the song
It is a pride for life-long
Music changes moods to good,
listening to it one forgets food.
Music is also used to earn bread
In uniting people it acts as a thread.

Learning music is a never-ending process,
It is never tiring even if a mile it crosses,
Music is a vast art,
It occupies every heart.
Music cheers people in a minute
It makes their dullness minute
Music is of different kinds
Each binds different minds
Music is brighter than sun,
learning it ? Is real fun.

RATNA TEJA VII
P. Obul Reddy Public School

ఒక చక్కని పాట అంటే అది కచ్ఛితముగా భావ, రాగ, తాళముల సమపాళ్ళ మిళితములే.

ప్రకృతిలోని మనోహర దృశ్యాలను కవి వర్ణించినను, శిల్పి సృష్టించినను, చిత్రకారుడు చిత్రించినను ఆ ఆనందము కనులున్నవారికే దక్కేది. సంగీతము మాత్రమే ఆ మాధుర్యాన్ని కబోదికి కూడ అందించగలదు.

సంగీతానికి మూలపురుషుడు పురందరస్వామి వారని శాస్త్రాలు చెబుతున్నాయి. ఇప్పటికీ ప్రతి ఒక్కరూ సంగీతమును సులభముగా అభ్యసించులకు వారు కూర్చిన సరళీ, జంట, అలంకారములు, గీతములు, వర్ణములు, కీర్తనలు అను వరుస మెట్లనే పునాదిగా చేసుకుంటున్నారు. అలాగే భక్తి పారవశ్యముతో త్యాగరాజస్వామి లెక్కకు మించిన కీర్తనలు పాడి శ్రీరామచంద్రుని దర్శింపచేసుకుని యుగాంతమైనా చెక్కుచెదరని కీర్తనలను మనకు వరముగా ఇచ్చారు.

శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణగారు, మరి కొంతమంది ఎన్నో రాగాలను ఉపయోగించి మృదుమధురమై, సౌందర్యభరితమైన పాటలను పాడి, సుదీర్ఘమైన వ్యాధులను సయితం నయం చేయుటకు ప్రయత్నిస్తున్నారని వింటున్నాము.

ఇంతటి ప్రాముఖ్యత గల సంగీతాన్ని విశదీకరించడం ఏ ఒక్కరికీ సాధ్యం కాదు.

- కుసుమ

POWER OF MUSIC

Music is one of the God - given gifts to humanity. It has been cultivated from the dawn of human history. It is the noblest of the fine arts and is the language of pure sound. It has a humanising influence. It is a powerful factor in the moulding of one's character. The baser instincts in him are suppressed and the nobler instincts developed. It elevates the soul, and has come to us from the hoary past; it is a powerful instrument in moral education and develops powers of concentration.

Adverting to the greatness of Music, Tyagaraja, the great composer has given some golden utternaces :

1) In his song in Saramati Raga he says, **"Sangita Gnana Vihinulaku Mokshamu Galada",** i.e., is there salvation for persons who are devoid of the knowledge of music ?

2) **Sangita Sastra Gnanamu Sarupya Sankhyadame Manasa** - Mukhari raga. Knowledge of the Science of Music conduces to bliss divine.

3) **"Mootadaraja nada Meruguta",** in the song Svara raga Sudharasa in Sankarabharana raga. If one becomes cognisant of the nada that originates in the navel part of the body. It is as good as attaining Moksha.

4) (Song Ananda Sagara Midani Gurudadhvani raga). Life which is not spent in swimming in the Ocean of Sangita Gnana, is a burden to the Earth.

Thus Music is both an art (Kala) and a Science (sastra). Its study and practice results in the development of the intellect and the soul. It removes the coarseness from human thought and expression and gives grace and refinement. A piece of Music finely rendered makes the listener forget this mundane existence and lifts him up to a higher plane. He tastes something of the sweet nectar of heavenly bliss - 'The Divine Ananda'. Music is thus a priceless treasure.

Beethoven (1770-1827) said that - Music is a revelation higher than all science and philosophy. So people or persons who are impervious to music are veritable human stones; for it cheers the moody and soothes the weary.

Hence, we can safely say that 'Music is a social virtue' as it not only develops the creative and constructive abilities but also a vivid sense of beauty.

SANGEETA

"MUSIC IS DIVINE"

Music is an art enjoyed by one and all irrespective of age or status. Music being universal cannot be classified as Western or Indian because the base of the music is common. Whether the music is vocal or instrumental it achieves it's goal of soothing one's heart and mind.

Music gives peace to the mind and relieves tensions. It creates tranquility and promotes rationality.

Secondly, music being an integration of components like sruti and laya, it can develop alertness of themind, concentration and enables an individual to diversify his thinking. This creates a healthy and sound body.

Above all, it has certain spiritual values. It is said that music is the easiest mode of pleasing the Almighty. Thus, during pujas etc., we sing hymns, songs, bhajans in musical form. That is why people say. "Music is Divine".

"Kokila Vocals" realising the divinity of music has taken it's birth for the awakening of 'music conciousness' among the people for their enlightnment.

K. N. KRISHNA KUMAR

సంగీత మాధురి

ఈనాటి మానవుడి జీవితానికి నిలకడ - నిదానం అన్నదే లేదు. అనితరము - ఉరుకులు - పరుగులు. అందువల్ల మానవుని మస్తిష్కం అలసిపోయి వాడిపోతున్నది. అటువంటి అలసిన మనసుకు కాస్తంత ప్రశాంతత చేకూరాలంటే చక్కని సంగీతానికి మించిన ఔషధి లేదు.

ఆహ్లాదకరమైన ప్రకృతిని వీక్షించి ఆనందించే తీరికలేని మానవుడు - ఆ అందమైన ప్రకృతి నుండి రూపొందిన సంగీతాన్ని వింటే ఆ ప్రకృతి సౌందర్యాన్ని కనులార కాంక్షించిన తృప్తి కలుగుతుంది. లయబద్ధమైన సంగీతం మనసుకు ఆహ్లాదాన్ని కలిగించే దివ్య ఔషధం.

దైవాన్ని స్మరించుకుంటూ రాగభరితంగా రెండు శ్లోకాలను పాడినా మనస్సుకెంతో తృప్తిగా ఉంటుంది. ఆ విధంగా దైవ సాన్నిధ్యానికి దగ్గరిదారి సంగీతం.

అటువంటి సంగీతం అందరూ నేర్చుకుంటే అందులో కొందరైనా సుశిక్షుతులై మరింత మందికి సంగీత శిక్షణ ఇస్తే సంగీతలక్ష్మికి న్యాయం చేసిన వారవుతారు.

సంగీతానికి భాషా - కుల - మత భేధాలు లేవు. ఏ వయసులోనైనా నేర్చుకోవచ్చు. ఏ వయసు వారైనా పాడుకోవచ్చు. ఎల్లలు లేనిది సంగీతం. అటువంటి మహత్తరమైన సంగీతాన్ని మనందరికీ అందుబాటులో నిలుపుతున్న 'కోకిలా ఓకల్స్' ఎంతైనా అభినందనీయము.

'కోకిలా ఓకల్స్' అచిరకాలంలోనే శాఖోపశాఖలుగా వృద్ధిచెంది అనేకమంది కోకిలలను సంగీతలక్ష్మిసేవకు సిద్ధం చేయాలని ఆశిస్తున్నాను.

ఇట్లు

సంగీతాభిమాని

ఎల్ది రాజ్యలక్ష్మి

సాంకేతిక నామం	శాస్త్రీయ నామం	ధ్వనులు పోల్చబడినవి
స	షడ్జం	నెమలి స్వరం
రి	రిషభం	వృషభ ధ్వని
గ	గాంధారం	మేక అరుపు
మ	మధ్యమం	క్రౌంచ పక్షి పలుకు
ప	పంచమం	కోకిల రవం
ద	ధైవతం	గుర్రపు రసం
ని	నిషాదం	ఏనుగు ఘీంకారం

సేకరణ : **వై. అనసూయా దేవి**

WHY I LIKE MUSIC . . . ?

I like music verymmuch, because Music makes everyone happy.

Music is very good to learn, than all the other activities.

Music is very good to sing and it is one of the most popular activities.

When we are Crying, Music can make us laugh.

It helps us to learn poetry and lessons.

I love to dance with Music. I love to hear and sing it.

I think we all love to sing the Music forever and forever.

SHREYA III

P. Obul Reddy Public School

A Tribute to Music

Music is a wonderful sensation
It is so wide with no limitation
It is a melodious world of creation
Every note in it is a new innovation
It is a key to man's imagination
It accords a spiritual inspiration
It is a passion, filled with emotion
It makes one's heart flow with compassion
It is an ultimate solution
for man's frustration
In commemoration, to all those who
have made a contribution
- this is my humbie salutaion

- HARSHITA



చిన్న వయసులోనే గొంతు విప్పిన **శ్రీ డి. సుబ్బారాయుడు** తన శైలిలో గాత్ర సంగీత లహరిలో తనదంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. ప్రముఖ సంగీత గురువు **శ్రీమతి సుందరీ జానకిరామన్** దగ్గర శిక్షణ పొందిన అనంతరం ఆయన ఆకాశవాణి, దూరదర్శన్‌లలో లలిత సంగీతం ఆర్టిస్టుగా శ్రోతలకు సుపరిచితులే. వివిధ ఆడియో కంపెనీల తరపున దాదాపు 35 క్యాసెట్లకు స్వరకల్పన చేశారు. ముద్దాయి - ముద్దుగుమ్మ, నర్తకి చలనచిత్రాలలో పాటలు పాడారు. కర్ణాటక గాత్ర సంగీతం, లలిత సంగీతంలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. శారీరక మానసిక ఆరోగ్యానికి గాత్ర సంగీతం పరమౌషధం అనే లక్ష్యంతో **'కోకిలా ఓకల్స్'** నెలకొల్పారు.

'కోకిలా ఓకల్స్'

ఇంటి నెం. 2-81/65, పాండురంగనగర్

హైదరాబాద్ - 18.



కోకిలా ఓకల్స్ - సంగీత సాధన



ఈ నవాభ్యుదయ విశాల సృష్టిలో
రాజీపడని లక్ష్యంతో లయబద్ధమైన లాలనతో
నిరంతర దీక్షతో దేదీప్యమైన దృష్టితో
నిస్వార్థమైన ఆశయంతో ఉద్భవించింది
ఈ ముద్దుల కోకిలా ఓకల్స్.

మృదువైన స్వరముతో, మధురమైన గానంతో
మనోరంజకమైన భావనతో
మమతానురాగాల సమ్మేళనతో
జనరంజకమై వెలుగొందాలని
పండిత, పామర మృదుమధుర
హృదయాలను పులకింపజేయాలని
మా ఆశీర్వచన నీరాజనాలు

డా॥ కె. యల్. కుమార్

D. సుబ్బారాయుడు
కోకిలా ఓకల్స్
H. No. 9-81/65, పాండురంగానగర్
హైదరాబాద్ - ౫౦౦ ౦౧౮.
Ph : 293297.

KOKILA VOCALS

(Organization to Propagate Classical Music)

D. Subbarayudu, H. No. 9-81/65, Panduranga Nagar,
Sanathnagar, Hyd'bad-18.

invites you one and all

For the Inaugural Musical Programme

on 11th January 1997 at 5-45 p. m.

at HARI HARA KALA BHAVAN

Chief Guest

Dada Saheb Phalke Awardee
Padmabhushan **Dr. Akkineni Nageswara Rao**

Presided by

Gnana Peeth Awardee
Aacharya **Dr. C. Narayana Reddy**

Releasing the Souvenir

Sri Tammineni Sita Ram
Hon'ble Minister for Information & Public Relations, Govt, of A. P.

Presenting the Momentoes

Sri Sripada Rao
Ex. Speaker A. P. Legislative Asembly

From SWARANJALI
H. No. 25, M. I. G. H.
Vijayanagar Colony,
Hyderabad-500 457. Ph: 228828